# విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు..

**ట్రీ కటింగ్, లూజ్ లైన్ల సమస్యల పరిష్కారానికి**

**పలు దఫాలుగా పనులు**

**పొదలకూరు,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-(రిపోర్టర్ ఆనంద్)** విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలకు కారణమవుతున్న చెట్ల కొమ్మలు, లూజ్ లైన్ల సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పొదలకూరు విద్యుత్ శాఖ ఏఈ జె. రఘు తెలిపారు.వేగంగా గాలులు వీచే సమయంలో విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు తగలడం, లూజ్‌గా ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగలడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా విద్యుత్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ట్రీ కటింగ్, లైన్ సరిచేసే పనులను చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బంది, ఇతర సహాయక సిబ్బంది సమన్వయంతో పలు ప్రాంతాల్లో పనులు నిర్వహించారు. విద్యుత్ అంతరాయాలకు కారణమవుతున్న సమస్యలను కొంతమేర పరిష్కరించామని ఏఈ రఘు తెలిపారు. అయితే పట్టణంలోని అన్ని సమస్యలను



పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు పలు దఫాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ముందస్తు సమాచారం అందించిన తర్వాతే పనులు విద్యుత్ లైన్లకు సంబంధించిన పనులు నిర్వహించే సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు సమాచారం అందిస్తామని ఏఈ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సిన పరిస్థితి ఉంటే, కార్యక్రమానికి ముందుగానే మీడియా ద్వారా పట్టణ ప్రజలకు సమాచారం చేరవేస్తామని పేర్కొన్నారు.ప్రజలు కూడా విద్యుత్ శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు.



చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతున్నా, విద్యుత్ తీగలు లూజ్‌గా ఉన్నా వెంటనే విద్యుత్ శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. శుక్రవారం చేపట్టిన పనులకు సహకరించిన విద్యుత్ శాఖ సిబ్బంది, ఇతర సహాయక సిబ్బంది, వినియోగదారులు, వ్యాపారస్తులు, ప్రజలు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ప్రజల సహకారంతో విద్యుత్ అంతరాయాలను మరింత తగ్గించి, పట్టణంలో నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తామని ఏఈ జె. రఘు తెలిపారు.

# మాచారంలో అంబరాన్నంటిన రాజేష్ ముదిరెడ్డి బర్త్‌డే వేడుకలు

**యువసేన ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్**

**తండాలు, కాలనీల్లో బాణాసంచా సంబరాలు**

**పేద మహిళలకు ఘనంగా చీరల పంపిణీ**

**నేతకు వెల్లువెత్తిన ప్రజా దీవెనలు**

**పెన్ పహాడ్,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-** మండలంలోని మాచారం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు, నిరంతరం ప్రజా సేవలోనే తరించే 'జన హృదయ నేత' రాజేష్ ముదిరెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. రాజేష్ యువసేన కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఎస్సీ మాచారం కాలనీ, గుడిబండ తండాలలో ఈ వేడుకలను ఒక పండుగలా నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న అపారమైన ప్రేమాభిమానాలను చాటుకుంటూ కార్యకర్తలు చేసిన హంగామా స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కేవలం హంగూ ఆర్భాటాలకే పరిమితం కాకుండా, రాజేష్ ముదిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో ఈ వేడుకలు జరగడం విశేషం. కాలనీ, తండాలోని పేద మహిళలకు భారీ ఎత్తున చీరలను పంపిణీ చేశారు. రాజేష్ ముదిరెడ్డి పుట్టినరోజున తమకు ఈ బహుమతి అందడంపై



స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా దీవించారు. అంతకుముందు అభిమానులు, యువసేన ప్రతినిధులు కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. బాణాసంచా కాలుస్తూ, జై కాంగ్రెస్.. జై రాజేష్ ముదిరెడ్డి అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ తీపి మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. రాజేష్ ముదిరెడ్డి రాజకీయ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా





ఉండాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ విజయవంతమైన వేడుకల్లో రాజేష్ యువసేన సభ్యులు ఇటికాల రాజేష్, వార్డ్ మెంబర్ గంగారపు నాగరాజు, లొడంగి విజయ్, నాగార్జునకు శ్రవణ్,భూక్యా రవీందర్,భూక్య నవీన్, భూక్యా అనిల్, కారింగుల లింగస్వామి, భూక్య సైదా, భూక్యా నితిన్, భూక్యా రవీందర్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రయాణ సమయాన్ని ఆదా చేసే గాల్లో ఎగిరే కారు- దేశంలో మొట్టమొదటి ఫ్లయింగ్ వెహికల్ ప్రోటోటైప్ టెస్ట్ సక్సెస్!

**యువకుడి అద్భుత ఆవిష్కరణ- ఫ్లయింగ్ వెహికల్‌ను**

**అభివృద్ధి చేసిన ఉత్తరాఖండ్‌కు చెందిన రవి- వెహికల్**

**ప్రోటోటైప్ పరీక్ష విజయవంతం**

పర్వత ప్రాంతాల్లో ప్రయాణం అంటే అంత ఆషామాషీ కాదు. మలుపుల రోడ్లు, ఇరుకైన రహదారులు ఉంటాయి. దీంతో ప్రయాణానికి చాలా సమయం పడుతుంది. అలాగే జర్నీకి టైమ్ కూడా ఎక్కువే పట్టేస్తుంది. అందుకే ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు, రవాణాను సులభతరం చేసేందుకు ఉత్తరాఖండ్‌లోని అల్మోడాకు చెందిన యువ ఆవిష్కర్త రవి తామ్తా కీలక ఆవిష్కరణ చేశారు. ఒక వ్యక్తిగత ఎగిరే వాహనాన్ని (కారు) అభివృద్ధి చేశారు. ఈ ఫ్లయింగ్ కారు ప్రోటోటైప్ టెస్ట్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఇంతకీ ఈ ఫ్లయింగ్ కారు ఎలా పనిచేస్తుంది? దీని వల్ల ప్రయాణ సమయంలో ఉన్న ఉపయోగాలేంటి? తదితర విషయాలు తెలుసుకుందాం.

**ఈ వెహికల్‌తో సమయం ఆదా**

రవి తామ్తా తాను తయారుచేసి ఫ్లయింగ్ కారు ప్రోటోటైప్ టెస్ట్ గురించి ఈటీవీ భారత్‌తో షేర్ చేసుకున్నారు. తన ఇంటికి వెళ్లే మార్గాన్ని ఆ ఎగిరే వాహనంలో ప్రోగ్రామ్ చేసినప్పుడు ఫలితాలు అద్భుతంగా వచ్చాయని వివరించారు. సాధారణంగా రోడ్డు మార్గంలో ప్రయాణించడానికి సుమారు 40 నిమిషాలు పట్టే దూరాన్ని, ఈ వాహనం ద్వారా గాలిలో కేవలం 12 నిమిషాల్లోనే చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ వెహికల్ ప్రోటోటైప్ టెస్ట్ సమయంలో ప్రయాణంలో కలిగిన అనుభవం చాలా బాగుందని చెప్పారు. తాను ఎంతోకాలంగా సాకారం చేసుకోవాలని చూస్తున్న కల చివరికి నిజమవుతోందనే భావనను కలిగించిందని అన్నారు. దీనికి 'హపిడా స్పైనెక్స్' అని పేరు పెట్టానని స్పష్టం చేశారు.

**ఏళ్ల తరబడి శ్రమకు దక్కిన విజయం**

అయితే ఈ ఫ్లయింగ్ కారు కేవలం ఒక వాహనం మాత్రమే కాదు. రవి సంవత్సరాల తరబడి చేసిన పోరాటం, ప్రయోగాల ఫలితం. రవి వ్యక్తిగత వాయు రవాణా అవకాశాలను అన్వేషించడానికి, వివిధ దశల్లో సాంకేతిక ప్రయోగాలు చేయడానికి కొన్నేళ్లపాటు శ్రమించారు. భవిష్యత్ రవాణాను రోడ్ల నుంచి గాలిలోకి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రస్తుతం





ప్రాథమిక దశలో ఉంది. భవిష్యత్తులో వ్యక్తిగత ఎగిరే వాహనాలు సామాన్య ప్రజల దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఇంట్లో కార్లు, బైక్‌లు ఎలా సాధారణం అయిపోయాయో, భవిష్యత్తులో వ్యక్తిగత ఫ్లయింగ్ వెహికల్స్ కూడా ప్రజలకు అంతే సులభంగా అందుబాటులోకి రావాలని రవి కలలు కంటున్నారు. ఈ క్రమంలో ఫ్లయింగ్ కారు ప్రోటోటైప్ టెస్ట్ సక్సెస్ రవికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.

**దేశంలో మొట్టమొదటి వ్యక్తిగత ఫ్లయింగ్ వెహికల్ ఇదే : రవి**

"దేశంలో వ్యక్తిగత వాయు రవాణా రంగంలో ఇదొక ముఖ్యమైన ప్రయోగం. దేశంలో తయారైన మొట్టమొదటి వ్యక్తిగత ఫ్లయింగ్ వాహనం ఇదే. స్వల్ప దూర ప్రయాణాల కోసం రోడ్లతో పాటు వాయు ప్రయాణాన్ని కూడా ప్రజలు ఉపయోగించుకునేలా సాంకేతికతను మరింత అభివృద్ధి చేస్తున్నాను. ఈ కారు ప్రోటోటైప్ టెస్ట్ విజయవంతమైనప్పటికీ, ఇది ప్రజల వినియోగానికి అందుబాటులోకి రావడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. ఏ ఫ్లయింగ్ వెహికల్ అయినా అనేక సాంకేతిక పరీక్షలను ఎదుర్కొవాలి. భద్రతా ప్రమాణాలను పాటించాలి. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందాలి. 2019లో నేనొక ఎలక్ట్రోలైట్ పంప్ యంత్రాన్ని అభివృద్ధి చేశాను. దీంతో ఈవీలను తక్కువ సమయంలో ఛార్జ్ చేయొచ్చు. అలాగే మొబైల్ ఛార్జింగ్ షూస్‌ను రూపొందించాను." అని యువ ఆవిష్కర్త రవి తెలిపారు. అల్మోడాకు చెందిన రవి తామ్తా చేసిన మొదటి ప్రయోగం ఇది కాదు. అతను గతంలో వివిధ సాంకేతిక ఆవిష్కరణలతో అందరి దృష్టిని ఆకర్షించారు. రవి అభివృద్ధి చేసిన ఒక స్టిక్‌ను ప్రస్తుతం ఉత్తరాఖండ్ అటవీ శాఖ ఉపయోగిస్తోంది. ఈ స్టిక్ కోసం రవి ఇప్పుడు ఆన్‌లైన్ ఆర్డర్‌లను కూడా అందుకుంటున్నారు. ఈ స్టిక్‌తో మొబైల్ ఫోన్‌లను కూడా ఛార్జ్ చేసుకోవచ్చు. టార్చ్‌గా కూడా పనిచేస్తుంది. రవి గతంలోనూ చాలా సాంకేతిక ప్రాజెక్టులను రూపొందించారు. 2007లో అతను ఒక బల్బుకు శక్తినిచ్చేందుకు ఒక సీసాలో బ్యాటరీని సృష్టించారు. ఈ ఆవిష్కరణకు అప్పట్లో రవి పలువురి నుంచి ప్రశంసలను అందుకున్నారు.

# తప్పుడు కేసుతో 17 ఏళ్లు జైలు- ఇద్దరినీ నిర్దోషులుగా ప్రకటించిన హైకోర్టు- పోలీసులకు చీవాట్లు!

**తప్పుడు హత్య కేసుతో 17 ఏళ్లు జైల్లో గడిపిన ఇద్దరు వ్యక్తులు-**

**ఇన్నాళ్లకు ఇద్దరినీ నిర్దోషులుగా ప్రకటించిన హైకోర్టు- తక్షణమే**

**విడుదల చేయాలని జైలు అధికారులకు ఆదేశాలు**


మధ్య ప్రదేశ్‌లో పోలీసుల నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు నిర్దోషులు ఏకంగా 17 ఏళ్ల పాటు జైలులో గడపాల్సి వచ్చిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. దమోహ్ జిల్లాకు చెందిన తులసీ రామ్, హర్ ప్రసాద్‌లపై హత్య కేసు నమోదు చేసి జీవిత ఖైదు విధించగా, 17 ఏళ్ల తర్వాత మధ్య ప్రదేశ్ హైకోర్టు వారిని ఇప్పుడు నిర్దోషులుగా ప్రకటిస్తూ వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. అసలు ఈ ఘటనలో ఏం జరిగింది, పోలీసుల కథనం ఏంటి, కోర్టు ఏం చెప్పిందో పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**పోలీసుల కథనం ప్రకారం జరిగింది ఇదీ!**

2009 ఆగస్ట్ 25న దమోహ్ జిల్లా మణియాదో పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ ప్రాంతంలో ప్యారేలాల్ గడరియా అనే వ్యక్తిపై కత్తితో దాడి జరిగినట్లు సమాచారం అందింది. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే ప్యారేలాల్ గడరియా తన కుటుంబంతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తులసీ రామ్ రాజ్‌పాల్, హర్ ప్రసాద్ అనే ఇద్దరే దాడి చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తర్వాత గడరియా మరణించడంతో- ఈ ఆరోపణల ఆధారంగా పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేసి హత్య కేసు నమోదు చేశారు.

**దర్యాప్తులో లోపాలు- మృతుడి భర్త, కుమారుడి భిన్న వాంగ్మూలాలు**

దమోహ్ జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ జరగ్గా, 2012లో భారతీయ శిక్షాస్మృతి (ఖాజ)లోని పలు సెక్షన్ల కింద ఇద్దరికీ జీవిత ఖైదు విధించింది. తాము నిర్దోషులం అని, తప్పుడు కేసులో



ఇరికిరించారని వాదిస్తూ తులసీ రామ్, హర్ ప్రసాద్ ఇద్దరూ అదే 2012 సంవత్సరంలో మధ్య ప్రదేశ్ హైకోర్టులో క్రిమినల్ అప్పీల్ దాఖలు చేశారు. తాము అసలు హత్య చేయలేదని చెప్పారు. ఇక కేసు విచారణ సందర్భంగా పోలీసుల దర్యాప్తులో అనేక కీలక లోపాలు బయటపడ్డాయి. కుటుంబ సభ్యుల ఆరోపణలతో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై (ఫిర్యాదు) ఎలాంటి అధికారి సంతకం లేకపోవడం కోర్టు గుర్తించింది. అసలు ఆ ఫిర్యాదు నమోదు చేసిన అధికారి ఎవరనే విషయాన్ని కూడా పోలీసులు స్పష్టంగా చెప్పలేకపోయారు. ఇంకా గాయపడిన ప్యారేలాల్ గడరియాను తాము పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చామని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్యారేలాల్ కుమారుడేమో పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చిన వెంటనే తన తండ్రి మరణించాడని వాంగ్మూలం ఇచ్చాడు. ప్యారేలాల్ భార్య ఇచ్చిన వాంగ్మూలం మాత్రం కుమారుడు చెప్పిన దానికి భిన్నంగా ఉంది. తన భర్త ఆస్పత్రిలో చనిపోయాడని ఆమె చెప్పుకొచ్చింది. మరో షాకింగ్ విషయం ఏంటంటే- ప్యారేలాల్‌కు చదవడం, రాయడం వచ్చినా తన పేరు మీద సంతకం చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్‌లో రాసిన రిపోర్టులో మాత్రం అతని వేలి ముద్రలు ఉండటం మరిన్ని అనుమానాల్ని రేకెత్తించింది. కోర్టు కూడా దీనిని అనుమానాస్పదంగా చూసింది.

**తప్పుడు కథనం, కల్పిత సాక్ష్యాలు- వెంటనే విడుదలకు కోర్టు ఆదేశం**

మరోవైపు, హత్యకు ఉపయోగించారన్న కత్తిపై తులసీ రామ్, హర్ ప్రసాద్‌లకు సంబంధించి ఎలాంటి వేలి ముద్రలు కూడా లభించలేదు. దీంతో పోలీసుల దర్యాప్తు విశ్వసనీయతపై ధర్మాసనం తీవ్ర సందేహాలు వ్యక్తం చేసింది. జస్టిస్ వివేక్ అగర్వాల్, జస్టిస్ అవనీంద్ర కుమార్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణలో, పోలీసులు తప్పుడు కథనం, కల్పిత సాక్ష్యాల ఆధారంగా ఇద్దరు నిర్దోషుల్ని కేసులో ఇరికించారని వ్యాఖ్యానించింది. పోలీసుల దర్యాప్తులో, కథనంలో నిజం లేదని చీవాట్లు పెడుతూ- తులసీ రామ్, హర్ ప్రసాద్‌లను నిర్దోషులుగా ప్రకటించింది. దీంతో వారిని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని సంబంధిత అధికారుల్ని హైకోర్టు ఆదేశించింది. 17 ఏళ్ల పాటు అన్యాయంగా జైలు శిక్ష అనుభవించిన ఇద్దరికి చివరకు న్యాయం లభించగా, ఈ కేసు పోలీసుల దర్యాప్తు,

## ఎస్‌వీఎన్ సాయి విద్యానికేతన్ జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**పొదలకూరుఆగస్టు 07 .అక్షరటైమ్స్:--(రిపోర్టర్ ఆనంద్)** ఎస్‌వీఎన్ సాయి విద్యానికేతన్ జూనియర్ కాలేజ్ (ఎస్‌పీబీవీడీ జూనియర్ కాలేజ్), పొదలకూరులో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ఐఓ టి. వరప్రసాద్ , పొదలకూరు ఎస్ఐ రాకేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అనంతరం ఎస్‌వీఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, ఎస్‌వీఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సీఈఓ ఏ. రవితేజ, మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్...

## .యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**మండల వ్యవసాయ అధికారిని శైలజ**



**కావలి/బిట్రగుంట,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-** బోగోలు మండలంలోని పలువురు ఫర్టిలైజర్స్ విక్రయదారులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే సమాచారం విశ్వసనీయంగా తెలిసిందని, అలా చేయడం వలన చట్టపరమైన చర్యలు తప్పవని బోగోలు మండల వ్యవసాయ అధికారిని బోగిరి శైలజ పేర్కొన్నారు. మండలంలోని పలు షాపులలో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు ఇచ్చిన సమాచారం మేరకు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ఏవో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ తో ఎంత రేటుకు ఇస్తున్నారో అదే రేటుకు రైతులకు అమ్ముతూ, వారికి రసీదు ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలు కు విక్రయాలు చేసి రైతులను ఇబ్బంది పెడితే ఆధారాలు తమ దృష్టికి వస్తే లైసెన్సును తొలగించాల్సి వస్తుందని మండలంలోని అన్ని షాపుల యజమానులు గుర్తిం...

## విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి**



**కావలి,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-** విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సొంత ప్రయోజనాలు, అవినీతి సంపాదన కోసమే జీవోలను మారుస్తూ లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో ఆవేదన నింపారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి బ్రిడ్జి సెంటర్ లో వైసిపి రాష్ట్ర పిలుపు మేరకు నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జగదీష్ రెడ్డి ల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష లో శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఏమి ఆశించి రెండు శాతం ఉన్న క్రీడల కోటాను 3 శాతానికి పెంచి, చివరికి పేకాట ఆడే వారికి కూడా, టగ్గాఫ్ వార్, దగ్గర నుండి అనేక రకాల క్రీడలను ఇందులో చేర్చారని విమర్శించారు. ప్రవేశ పరీక్ష రాత లేకుండానే ఎంపిక కావచ్చని నిబంధనలకు విరుద్ధం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యువత, విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలుపుతుంటే సమాధానం చెప్పే ధైర్యం కూటమి ప్రభుత్వం వద్ద లేదన్నారు. "వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రమ్మనడం కాదు.. ఇక్కడ కూర్చున్న నిరుద్యోగులు, విద్యావంతులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పండి" అని సవాల్ విసిరారు. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సరిగ్గా వచ్చాయని.. కానీ కూటమి ప్రభుత్వంలో విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ దీక్షలో కావలి పట్టణం లోని, రూరల్ మండలం లోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

## . సేవతత్పరుడు అమర వేదగిరి గుప్తా కు పలువురు సన్మానం



**కావలి,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-** కావలి పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు, కావలి మండల ఆర్య వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు, 33 వ వార్డ్ మాజీ కౌన్సిలర్,"అమర వేదగిరి గుప్తా' ను శుక్రవారం పలువురు ప్రముఖులు, ఆర్య వైశ్యలు కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. నెల్లూరు జిల్లా (రూరల్) ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా రోజున శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కావలి ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతుగంటి ఆలేఖ్య శ్రీకాంత్ దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరావతి స్కూల్ లో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం





**పొదలకూరు,ఆగస్టు 07 .అక్షరటైమ్స్:-(రిపోర్టర్ ఆనంద్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పొదలకూరు లోని అమరావతి స్కూల్లో వైద్యుల పర్యవేక్షణలో వైద్య సిబ్బంది అర్హులైన వంద మందికి పైగా బాలికలకు టీకా వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ రిషిత మాట్లాడుతూ గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు ఈ ఆరోగ్య కార్యక్రమానికి అమరావతి స్కూల్, పొదలకూరు పూర్తి మద్దతు తెలుపుతూ విద్యార్థినుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా అమరావతి పాఠశాల అధినేత కె. సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థినుల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలకు తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.ఇదే విధంగా మంగళవారం ఉదయం తమ పాఠశాలలో అర్హులైన విద్యార్థులకు వేసే డి పి టి వాక్సినేషన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, సబ్ యూనిట్ అధికారి ఆంజనేయ వర్మ, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

